అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం : చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర

విశాలాంధ్ర - విజయనగరం : భారతదేశంలో అన్ని కులాలు, మతాలు, బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతిని కోరి, స్వేచ్ఛా జీవితాన్ని, సమాన హక్కులను కలుగజేస్తూ, అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో, రాజ్యాంగ కర్తగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి, ఎప్పటికీ మర్చిపోలేమని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల అమలు తమ లక్ష్యమని, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరి సహస్ర పేర్కొన్నారు. విజయనగరం మండలం ధర్మపురి గ్రామ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆమె మంగళవారం ఆవిష్కరించారు. మంచి కార్యక్రమాలకు సహాయం చేసే పెద్ద మనసున్న జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వద్దకు వెళ్లి ఎప్పటినుంచో తాము చేయాలనుకుంటున్న కాలనీలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు గురించి, ధర్మపురి ఎస్సీ కాలనీ ప్రజలు వివరించారు. వెంటనే స్పందించిన మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ అధ్యక్షురాలు, తన కుమార్తె, సిరి సహస్రకు విగ్రహాన్ని ఏర్పాటు చేయించే బాధ్యతలు అప్పగించారు. అంబేద్కర్ ఆశయాలను ఆరాధించే సిరి సహస్ర అతి తక్కువ సమయంలో కాలనీలో విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ఎన్నాళ్ళ నుంచో అనుకున్న విగ్రహ ఏర్పాటు కల నెరవేరడంతో కాలనీవాసులు, అంబేద్కర్ ఇండియా మిషన్ ప్రతినిధులు విగ్రహ ఆవిష్కరణకు ముహూర్తం నిర్ణయించి సిరి సహస్రను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు సిరి సహస్ర మంగళవారం ధర్మపురి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు బైకు ర్యాలీ నిర్వహించి, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీ యువకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్పెట్ పరచి, పూలమాలలు వేసి, పూల వర్షం కురిపించి, మంగళ హారతులు ఇచ్చి, భాజా భజంత్రీలతో ఆహ్వానించారు. సిరమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను తాను ప్రాణప్రదంగా ఇష్టపడతానన్నారు. మంచి కార్యక్రమాలకు చిన్న శ్రీను సోల్జర్స్ ఎప్పుడు సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీను, దక్షిణామూర్తి, రామకృష్ణ,రాజు, అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా అధ్యక్షులు అద్దూరి సీతబాబు, మలిజెడ్డి అప్పారావు, సభాధ్యక్షులు, జిల్లా కన్వీనర్ కెల్ల భీమారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లోపింటి లక్ష్మణరావు, దండాల జగదీష్, డివకాల సూర్యం, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీ యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన టిఎన్ఎస్ఎఫ్ఎస్ కోట అధ్యక్షులు డెక్క

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని కుమ్మపల్లి గ్రామానికి చెందిన శృంగవరపుకోట నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు డెక్క ఈశ్వరరావు అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబుకు మంగళవారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా లోకేష్ యువగళం పాదయాత్రలో డెక్క ఈశ్వరరావుతో పాటు మండల టీడీపీ నాయకులు సంజయ్ నాయుడు గుమ్మడి గణేష్, కొండలరావు, వాసు తదితరులు కలసి నడిచారు. ఈ సందర్భంగా యువగళం ముగింపు సభను విజయవంతం చేయాలని నారా లోకేష్ చెప్పారని నియోజక వర్గం టీఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు డెక్క ఈశ్వరరావు తెలిపారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన

విశాలాంధ్ర - గజపతి నగరం : గజపతి నగరం తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై రాజకీయ పార్టీ నాయ కులకు గజపతినగరం నియోజక వర్గ ఓటరు నమోదు అధికారి డి.వెంకటేశ్వరరావు మంగళవారం అవగాహన కల్పించారు ఇందుకోసం మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మరడాన అరుణకుమారి ఎన్నికల ఉప తాసిల్దార్ సతీష్ పాల్గొన్నారు.

లక్ష్యంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

వన్ టౌన్ సిఐ వెంకట్రావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : లక్ష్యంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఒకటో పట్టణ సిఐ బి.వెంకట్రావు అన్నారు మంగళవారం పట్టణంలో ఫోర్ ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, ఎవరైతే ఇంటర్, డిగ్రీ చదివే సమయంలో క్రమశిక్షణతో వ్యవహరించి, చదువు పట్ల శ్రద్ధ చూపి, లక్ష్య సాధనకు కృషి చేస్తారో వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారు అన్నారు. ఈ సమయంలో మన వ్యక్తిగత జీవితాలను మనతో ఉండే స్నేహాలు చాలా ప్రభావాన్ని చుపుతాయన్నారు. కావున, ఎవ్వరూ చదువుని నిర్లక్ష్యం చేయవద్దని, మంచి లక్ష్యంతో చదివి, ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, మీరు చదువుతున్న కళాశాలకు, మీ ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉన్న సాంకేతిక (ఇంటర్నెట్) సద్వినియోగం చేసుకొని, మంచిని గ్రహించేందుకు ప్రయత్నించాలి అని అన్నారు. మహిళల రక్షణకు పోలీసుశాఖ ప్రవేశ పెట్టిన దిశ ?? యాప్ ను తప్పనిసరిగా మొబైల్స్ లో నిక్షిప్తం చేసుకుని, ఆపద సమయంలో యాప్ ఉపయోగించి పోలీసుల సహాయాన్ని పొందాలన్నారు. అదే విధంగా సైబరు మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ రామ్ గణేష్, కళాశాల అధ్యాపకులు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమా..అక్కసుతోనే తప్పుడు ఆరోపణలు

టీడీపీ మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ

విశాలాంధ్ర - భోగాపురం : భోగాపురం టిడిపి కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక పత్రికలో వచ్చిన కథనాలను అయన తీవ్రంగా ఖండించారు. 2001 లో జాతీయ రహదారి విస్తరణ పరిహారం 18 లక్షలు కర్రోతు సత్యనారాయణ దోచేసాడని వచ్చిన కథనం పై స్పందిస్తూ ఆ పరిహారాన్ని అప్పటికే రెవిన్యూ రికార్డులలో అర్హులైన ఓదూరి అప్పయ్య, అవనాపు సన్యాసి లకు అందజేశారని అన్నారు. తదనంతరం 2006లో నేను ఆ భూమిని వారివద్ద నుండి కొనుగోలు చేసానని తెలుపుతూ దస్తావేజులు చూపించారు. 2006లో నేను కొన్న భూమి యొక్క పరిహారం 2001లో నేను ఎలా తీసుకోగలనని ప్రశ్నించారు. అలాగే రికార్డులు గల్లంతు అన్న ఆరోపణకు సమాధానంగా కార్యాలయంలో రికార్డులు లేకపోతె సంబంధిత అధికారుల భాధ్యత కానీ దానికి నేనలా బాధ్యుడి నని అన్నారు. నారాలోకేష్ పాదయాత్ర యువగళం విజయోత్సవ సభ పోలిపల్లి గ్రామంలో మా తమ్ముడు కర్రోతు బంగార్రాజు అద్వర్యంలో నిర్వహిస్తు న్నందున తమను రాజకీ యంగా ఎదుర్కొలేకే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అయన అన్నారు. మా కుటుంబాన్ని రాజకీయంగా దిగజార్చడానికి కొంత మంది నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. దీని కోసం బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. దీనిలో నేను తప్పు చేసినట్టు రుజువైతే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేదని దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో విజయనగరం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న 30 మంది క్రీడా కారులకు 25,000 వేల రూపాయల విలువైన క్రీడా దుస్తులను బొడ్డవరలోని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్వగృహంలో ఎమ్మెల్సీ సతీమణి, ఎస్.కోట మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు (సుబ్బలక్ష్మి) చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సుధారాజు మాట్లాడుతూ ఈనెల 24, 25 తేదీల్లో ప్రకాశం జిల్లాలో జరుగబోవు రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి.సూర్యనారాయణరాజు, బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకురాల అవార్డు కైవసం చేసుకున్న చింతా శారద

విశాలాంధ్ర - బొబ్బిలి : ప్రపంచ మానవ హక్కుల సంఘం విశ్వ మానాధికార్ పర్షిత్ ఈ నెల 10న లక్నో ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన 75వ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ట్రేనింగ్ మరియు అవార్డు వేడుకలు ఎంపికల్లో స్థానిక అభ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మరియు డబ్ల్యు హెచ్ఆర్సీ సౌత్ ఇండియన్ మహిళా అధ్యక్షులు డాక్టర్ చింతా శారదకు ఉత్తమ సోషల్ కార్యకర్తగా ఎంపిక చేసి అవార్డ్‌ను న్యూఢిల్లీ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ రమేష్ కుమార్, మాజీ డిజిపి ఎండబ్ల్యా అన్సారి ప్రపంచ మానవ హక్కుల అధ్యక్షులు డాక్టర్ ఎం అన్సారి, ఉపాధ్యక్షులు ఎం అన్వర్ చేతుల మీదుగా అవార్డును డాక్టర్ చింతా శారదకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చింత శారద మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల సంఘం సేవలను గుర్తించి అవార్డు బహుకరించినందుకు చాలా సంతోషంగా ఉందని మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. డాక్టర్ చింత శారదకు అవార్డు రావడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రజలు ప్రజా సంఘాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వన సమారాధనలు ఆరోగ్య సందేశాన్ని చాటి చెబుతాయి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : వన సమారాధనలు ఆధ్యాత్మిక చింతన ఆరోగ్య సందేశాన్ని చాటి చెబుతాయని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహనరావు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం సారిపల్లి ఇండస్ట్రియల్ ఏరియా దిబ్బేశ్వరం ఆలయం వద్ద రజక సంఘం ఉమ్మడి విజయనగరం జిల్లా కార్తీక వన సమారాధన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సోదరీ సోదరీమణులు ఆత్మీయ కలయికగా ఈ వేదికను మలుచుకున్నారు. కార్యక్రమంలో మోహనరావు మాట్లాడుతూ వనసమారాధన మన సాంప్రదాయమని చెప్పారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను మనం పాటిస్తూ వస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తంగేటి భాస్కరరావు, కార్యదర్శి చిన్న, కోశాధికారి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంను ప్రారంభించిన మండల ప్రెసిడెంట్

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లం మండలం చెన్నెపేట గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంను ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ పరిపాలనకి దిక్సూచిగా మారారని తెర్లం మండల నాయకులు పేర్కొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ప్రభు త్వంలో పొందిన సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను తీసుకువచ్చేందుకు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారని ప్రస్తుతం సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు.

జగనన్న ప్రభుత్వం చేస్తున్న మంచిని గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)

విశాలాంధ్ర - గరివిడి : పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో చీపురుపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మాట మీద నిలబడి కుల.,మత.,ప్రాంతం., పార్టీ భేదం చూడకుండా పథకాలు అందరికీ వర్తించేలా పనిచేస్తుంది మరియు కేవలంఅర్హతప్రామాణికంగా చూసిన ప్రభుత్వం.., జగనన్న అభివృద్ధిని., మంచిని గ్రామ స్థాయి లోకి తీసుకెళ్లవలసిన అవసరం., బాధ్యత సోషల్ మీడియాకు ఉందని ,మరియు ప్రతి పక్షాలను వచ్చు మీడియా ను ధీటుగా ఎదుర్కోవలసిన అవసరం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా సోషల్ మీడియా నియోజకవర్గ మరియు మండల స్థాయి గ్రామ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - జామి : ఆరోగ్య కార్యక్రమాల అమలు చేయడంలో, ప్రజలకు సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించాలని వైద్యాధికారి డాక్టర్ ఆర్.సామ్రాజ్యలక్ష్మి కోరారు. మంగళ వారం ఉదయం జామి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అందించుచున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి ఒక్కరూ నిబద్ధతగా పనిచేయాలని అన్నారు. గర్భస్థ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆడ పిల్లలను సంరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ గర్భిణీలను చైతన్యవంతం చేయాలని తెలియచేసారు. ప్రతి ఆశా కార్యకర్తకు రెండు చీరలు, చిన్నపిల్లలకు ఇంటి ఆధారిత సంరక్షణకిట్టులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్. నాగశ్వేత, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్ ప్రేమ కుమార్,హెచ్.వి.భవాని, వైద్యసిబ్బంది సత్యనారాయణ, సత్యప్రసాద్,ఎ.ఎన్.ఎమ్.లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలను శతశాతం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : అర్హలకు శత శాతం ప్రభుత్వ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అందుకు అనుగుణంగా గ్రామ సచివాలయం ఉద్యోగులు మరియు వాలంటీర్లు పని చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఐటీడీఏ పరిధిలో గల మండలాలలో గల గ్రామ సచివాలయంల ఉద్యోగులు మరియు వాలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటు వంటి రిఫ్రెషర్ ట్రైనింగ్ కోర్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కుల, మత వర్గ వర్గ పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ సాయం అందించాలన్నదే ప్రధాన లక్ష్యంగా చేసుకుని నేడు రాష్ట్రంలో గొప్ప సుపరిపాలనను కొనసాగించడం జరుగుతుందని, కావున ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా ప్రతీ ఒక్కరూ తప్పక పని చేసి అర్హులు అయిన ప్రతీ ఒక్కరికీ సహాయపడేలా సచివాలయం ఉద్యోగులు వాలంటీర్లు అంతా ఒక బృందంలా పని చేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు. అలానే డిజిటల్ అసిస్టెంట్ లు ఫేస్ ఆఫ్ ది సచివాలయం అని మీరు అంతా కూడా చక్కగా పని చేసి అందరినీ సమన్వయం చేసుకుని ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏ ఏం సి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాథ రావు బంకూరు రవి కుమార్, సర్పంచ్ బంగారంమ్మ, జేసిఎస్ కన్వీనర్ బి.వాసుదేవరావు, సీనియర్ నాయకులు శేఖర్, ఎంపిడిఓ షేక్ మహమ్మద్ అకీబ్ జావేద్, కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఐటిడిఎ పిఓ విష్ణుచరణ్

విశాలాంధ్ర - కురుపాం : నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. మంగళవారం కురుపాం, జియ్యమ్మవలస మండలాలలో కల్వర్టులు,రోడ్లు నిర్మాణపనులను ఆయన పరిశీలించారు. జియ్యమ్మవలస మండలంలో టెకరికండి నుండి భల్లుకోట వరకు, టి.కె. జమ్ము నుండి పల్లపుసిర్పి వరకు, మరియు పల్లపుసిరి నుండి నడిమి వరకు నిర్మిస్తున్నరోడ్డుపనులు, కురుపాం మండలం జుంబ్రి గ్రామం నుండి కొత్తగూడ, జుంబ్రిగ్రామం నుండి నాయుడు గూడ గ్రామాలకు బి.టి.రోడ్డు మరియు భీం పురం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు. ప్రోజెక్టు అధికారి పనులు వివరాలనుఈఈ శాంతేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. పనులలో నాణ్యత పాటించాలని, సకాలంలో పనులు పూర్తిచేయాలని ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ సింహాచలం, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

8న మన్యం జిల్లాలో పురందేశ్వరి పర్యటన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ నెల 18న పర్యటించనున్నారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి పార్వతీపురం నియోజకవర్గ కన్వీనర్ సొండి సంజీవి పిలుపునిచ్చారు. బిజెపి ఉన్నత విలువలతో దేశమంతటా విస్తరించి కూడిన పార్టీగా అవతరించిందని, రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు మించి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల భవిష్యత్తుకు కృషి చేస్తుందని రేపు జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఆంధ్ర రాష్ట్రంలో తనదైన మార్కు చూపిస్తుందని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుల పర్యటనలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కారం కోరుతూ 14,15 వ తేదీలలో ఆశాల ధర్నా

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ 14,15వ తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయలో జరగబోవు నిరవధిక ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ ఆశావర్కర్ల యూనియన్ పిలుపునిచ్చింది. మంగళవారం మండలంలో బాగువలస, మామిడి పల్లి,తోణాం, మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సాలూరు మండల నాయకులు రాజేశ్వరి, త్రివేణి, ఆదిలక్ష్మి, భారతి లు ఆశా వర్కర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఐదు లక్షల రూపాయలు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ సమయంలో లక్ష రూపాయలు అందించాలన్నారు.ఆశాలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో పాటు మరణించిన ఆశ కార్యకర్తల స్థానంలో వారి కుటుంబ సభ్యులకే అవకాశం కల్పించాలని కోరారు.కనీస వేతనం అమలు చేయాలన్నారు.పై డిమాండ్ ల సాధన కోసం కలెక్టర్ కార్యాలయాల వద్ద 36 గంటల పాటు వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీను సందర్శించిన జిసిడిఓ రోజారమణి



విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని జోగంపేట కేజీబీవీను జీసిడిఓ కే.రోజా రమణి మంగళ వారం సంద ర్శన చేశారు. పదవ తరగతి, ఇంటర్మీ డియట్లో ఈ సంవత్సరం శతశాతం పలితాలు, అదిక మార్కులు సాధించుట కొరకు సమగ్రశిక్ష, ఆంధ్రప్రదేశ్ వినూత్నముగా ఏర్పాటు చేసిన 100 రోజుల పథక ప్రణాళిక అమలు గూర్చి వివరించారు.వంద యాక్షన్ ప్లాన్ ప్రతీ ఒక్క టీచర్ దగ్గర ఉండాలని, పదో తరగతి ఎస్ ఏ 1దృష్ట్యా నేటినుండి ఖచ్చితంగా యాక్షన్ ప్లాన్ అమలు జరపాలని, పరీక్ష పెట్టిన వెంటనే ప్రిన్సిపుల్స్ అఫ్ వాల్యుయేషన్ రాసి పేపర్స్ దిద్ది, ఎనాలిసిస్ చేయాలన్నారు. వెనుక పడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సిలబస్ పూర్తి కానీ సబ్జెక్టు టీచర్స్ వీలైనంత ఎక్కువ టైం పనిచేసి వారంలోనే కంప్లీట్ చేయాలన్నారు.షెడ్యూల్ ఖచ్చితంగా అమలు జరగాలన్నారు. దీంతో పాటు టెండర్ కూరగాయలు వచ్చినప్పుడు ఫ్రెష్ నెస్ చూడాలని,మెనూలో ఎటువంటి అవకతవకలు జరగకూడ చూడాలని కోరారు.మూడు నెలలు టీచర్లు అందరు కష్టపడి, ఇష్టంగా పనిచేయాలని, కేజీబీవీ వధంలో విప్లవాత్మాకమైన మంచి మార్పు తీసుకురావాలని చెప్పి తగు సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఆమెతో పాటు స్పెషల్ ఆఫీసర్ సంధ్య, పాటశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలి : ఏపీఎస్ఐఆర్డీ డైరెక్టర్ మురళి

విశాలాంధ్ర - పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం : రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన సచివాలయాల వ్యవస్థను పటిష్ట పరిచేందుకు సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు విధులు నిర్వహించాలని, ఈ మేరకు సచివాలయాలకు వచ్చే ప్రజల ప్రవర్తన తెలుసుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలని సచివాలయాల ఏపీ ఎస్ ఐ ఆర్ డి (పంచాయతీరాజ్ శాఖ) డైరెక్టర్ జే.మురళి హితవు పలికారు. మంగళవారం ఆయన స్థానిక వై టి సి లో సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం ఈ శిక్షణను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. సచివాలయాల్లో ఏమైనా సాంకేతిక లోపాలు ఉంటే తమకు సమాచారం అందించాలని అన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజల మన సులను ఎరిగి వారి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో మొదటి విడతగా ఆరు ఐటిడిఏల పరిధిలో ఉన్న 43 మండలాల్లో 20వేల మంది గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి శిక్షణను అందిస్తున్నామని అన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తమ విధుల నిర్వహణ, గోల్డ్ అచీవ్మెంట్ తదితర విషయాలపై పూర్తిగా అవగాహన ఏర్పాటు చేసు కోవాలని అన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి టీం వర్క్ చేసుకొని విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ మేరకు గ్రామ సచివాలయ సిబ్బంది వ్యక్తిగతంగా ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా మెడిటేషన్ (ధ్యానం) పై కూడా శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో హార్టిఫుల్ నెస్ మెడిటేషన్ ఇనిస్టూట్ జోనల్ కోఆర్డినేటర్ (ఎన్జీవో) లక్ష్మణరావు, జిల్లా కోఆర్డినేటర్ జే వి ఎస్ ఎన్ రాజు, శిక్షకులు జే. సుధారాణి, ఇన్చార్జి ఎంపీడీవో జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం : అంగన్వాడి కేంద్రాల సిబ్బంది సమస్యలు పరిష్కారం కోరుతూ మంగళ వారం నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడి కేంద్రాల సిబ్బందికి టీడీపీ నేత,మాజీ ఎమ్మెల్యేబొబ్బిలి చిరంజీవులు సంఘీభావాన్ని ప్రకటించారు. మంగళ వారం ఆయన శిభిరం వద్దకు వెళ్ళి మాట్లాడారు.ప్రభుత్వం తక్షణమే అంగన్వాడి కేంద్రాల సిబ్బంది కోర్కెలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు పట్టణ కౌన్సిలర్ బడే గౌరు నాయుడు, పెంకి వాసు, బంగారు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం లయన్స్ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దొగ్గ మోహన్ పస్తుమర్తి వెంకట ప్రసాద్ (బుజ్జి)ల ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ చైర్మన్ డాక్టర్ వివేక్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉచిత నేత్ర వైద్యానికి పార్వతీపురం పరిసర గ్రామాల నుండి వచ్చిన 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 54 మందిని విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం లయన్స్ క్లబ్ సహకారంతో పంపిస్తున్నట్లు ఫ్రీ మెడికల్ క్యాంపు చైర్మన్ డాక్టర్ యాళ్ల వివేక్ తెలిపారు.

పలుగ్రామాల్లో జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాల్లో పాల్గొన్న జమ్మాన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పనుకుపేట, బల్ల క్రిష్టాపురం గ్రామాల్లో రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ మంగళ వారం సాయంత్రం సందర్శించి రాష్ట్రానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి గడచిన నాల్గున్నరేళ్ళ కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. రానున్న సాధారణ ఎన్నికలలో మరలా సీఎం జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. యువత కోసం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బల్లకృష్ణాపురంలో ఉప సర్పంచ్ బల్ల జగన్నాథం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు కార్యకర్తలు, నిడగల్లు మాజీ సర్పంచ్ వెంకట నాయుడు పెదబోగీల వైస్ సర్పంచ్ అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో అందరికీ సంక్షేమ ఫలాలు

పాదయాత్రలో ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, మరో ముప్పై ఏళ్ళు రాష్ట్ర సీఎంగా జగనన్న కొనసాగాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆకాంక్షించారు. సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలనే దృఢమైన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తిరుమలకు చేస్తున్న విజయహో జగనన్న పాదయాత్రలో భాగంగా మంగళవారం అనగా 35వ రోజు కోవూరు నియోజకవర్గం నార్త్ రాజుపాలెం గ్రామంలో గల అన్నమయ్య గ్రీన్ వ్యాలీ వద్దనుండి నెల్లూరు పట్టణం కొత్త బ్యారీజీ మీదుగా నెల్లూరులోని విశ్వబ్రాహ్మణ సేవాసంఘం కళ్యాణ మండపం వరకు 12 కి.మీల దూరం పాదయాత్ర కొనసాగించారు.

- ఎమ్మెల్సీ రఘురాజుకి ఘన స్వాగతం, కేక్ కట్ చేయించిన అభిమానులు..

స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్సీ రఘురాజుకి ఘన స్వాగతం పలికి, ఆయనకు శుభాకాంక్షలు, సంఘీభావం తెలియజేసారు. స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఎమ్మెల్సీ చేతులమీదుగా కేక్ కట్ చేయించి వేడుక జరిపారు. అనంతరం పాదయాత్రగా కొనసాగించి, పట్టణంలో గల దివంగత వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

- మడం తిప్పని యోధుడు, మాటతప్పని నిజమైన ప్రజానాయకుడైన జగన్ ఒక్కరే : ఎమ్మెల్సీ రఘురాజు

మడం తిప్పని యోధుడు, మాటతప్పని నిజమైన ప్రజా నాయకుడైన జగన్ ఒక్కరే అని, జనం కోసం అన్న మళ్ళీ అధికారంలోకి రావాలి అని, మళ్ళీ మన రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో తాను తన నివాసం బొడ్డవర నుండి తిరుమలకు సుమారు 820 కిలోమీటర్లు 43 రోజులపాటు కాలినడకన వస్తాననే సంకల్పంతో ఈనెల 8వ తేదీన బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలకు బొడ్డవర నుండి బయలుదేరి తిరుమలకు కాలినడకన వెళుతున్నట్లు విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ రఘు రాజు తెలిపారు. గడిచిన నాలుగున్నరేళ్ళుగా దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగనన్నే అని స్పష్టం చేశారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యా దీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపు నేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పొరేషన్ల ద్వారా అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతు న్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలి చిందన్నారు. సంక్షేమ పథకాలు ఏవైనా సరే కొనసాగాలంటే జగనే కావాలి జగనే రావాలని, అన్ని వర్గాలకు ఆపన్న హస్తం అందించి అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా నడుస్తున్న జగన్ అన్న మన కోసం మళ్ళీ రావాలని తాను కోరు కుంటున్నట్లు తెలిపారు. తన పాదయాత్రకు సంఘీభావం తెలిపిన స్థానిక ఎమ్మెల్యేకి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ రఘురాజు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.ఎ.ఎ.బి చైర్మన్ నిరంజన్ రెడ్డి, కోవూరు ఏ.ఎమ్.సి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటిసి కె.శ్రీలత, వైస్ ఎం.పి.పి నర సింహారెడ్డి, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మల్లిఖార్జున రెడ్డి, సర్పంచులు లక్ష్మీకుమారి, ప్రమీ లమ్మ, శ్రీవాణి, చిరంజీవి, ఎం.పి.టి.సి కళ్యాణి, డి.ఎల్.డి.ఏ డైరక్టర్ దినేష్ రెడ్డి, వైస్ సర్పంచ్ షేక్ అహ్మద్, నాయకులు సుభాష్, రాజా, భాస్కర్ రెడ్డి, అనూప్, ప్రసాద్, మల్లిఖార్జున్, పలువురు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నారాలోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గణపతినీడి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాద యాత్ర 3000 కిలోమీటర్లు విజయ వంతంగా పూర్తి చేసుకున్న నేపథ్యంలో నారా లోకేష్‌ను వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణ పతినీ డి.శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అభి నందించారు. తొండంగి మండలం ఒంటి మామిడి జంక్షన్‌లో కలిసి ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికను నారాలోకేష్‌కు అందచేసారు.

ఘనంగా వాకాడ గోపి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గరివిడి : మండలంలో ఆత్మీయులు., నిస్వార్థ సేవకులు నిరంతర సమాజ ప్రేమికులు అందరిని సమానంగా చూసే హృదయులు మరియు మండల వైఎస్ఆర్పిపి నాయకుల గర్భాం ఎస్ఎంఎస్ డైరెక్టర్ అయిన వాకాడ గోపి' 57సం నిండి 58 సంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కుటుంబ సభ్యులు ఆత్మీయులు.., నాయకుల అభిమానులు కార్యకర్తలు., తదితరులు అందరి మధ్య పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మరియు మండలంలో ఆయన పేరు మీద ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్.., చీపురుపల్లి మండలం బాబూజీ వృద్ధ ఆశ్రమం లో భోజన సదుపాయం కార్యక్రమం జరిగింది..., ఆయన గురించి చెప్పాలంటే.., అర్హత ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ ప్రధాత ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అని అక్కున చేర్చుకొనే స్వభావం గల ఆదర్శమూర్తి అన్యాయంను ప్రశ్నించే ఒక "ఆయుధం ఉపాధికి దారిచూపే ఒక బాటసారి ఆకలితో ఉన్న వారికి ఆకలి తీర్చే ప్రేమమూర్తి. నిరంతరం ఉత్తమ సమాజం కావాలి ఉండి తీరాలి అని కోరుకొనే ఉన్నత మనస్వి నిరంతరం శ్రమించే కార్మికరూపి. అత్యుత్తమ గుణశీలి ఎందరో బ్రతుకులకు నీడనిచ్చిన మరియు అందరికీ ఇలా ఉండాలి అను ఆదర్శప్రాయ నామధేయులే వాకాడ గోపి.

కేఆర్ పేట పాఠశాల సందర్శించిన ఎంపీపీ

విశాలాంధ్ర - వేపాడ : మండలం కృష్ణారాయిడపేట గ్రామంలో బుధవారం ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్) సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిషత్ ప్రాదేశిక పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థుల హాజర పట్టికను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైనటువంటి భోజన సదుపాయాలను ఎలా ఉన్నాయో పరిశీలించి విద్యార్థులతో పాటుగా మధ్యాహ్నం భోజనం చేసి వ్యక్తం చేశారు. అలాగే వంట నిర్వాహకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆలబోని పైడిబాబు గ్రామ ఉపసర్పంచ్ రామకృష్ణ, సచివాలయం కన్వీనర్ దొగ్గ స్వప్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.

యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కార్తీక మాసం సందర్భంగా విజయనగరం జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యాదవుల కార్తీక సమారాధన (పిక్నిక్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి కారుమూరి నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు, విశాఖ మేయర్ గొలగని హరి కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రికారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో యాదవులంతా ఐక్యంగా ఉండాలని జిల్లాలో యాదవులు విద్య పరంగా, వ్యాపార పరంగా, అభివృద్ధి చెందాలని . రాజకీయంగా వ్యక్తిగతంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ యాదవుల కష్టసుఖాల్లో వెన్నంటే ఉంటానని, జిల్లాలో యాదవులకు రాజకీయంగా త్వరలో తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాడ మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మధు మాట్లాడుతూ యాదవులకు జిల్లాలో రాజకీయంగా తగిన గుర్తింపు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆహార కమిషన్ మెంబర్ నమ్మి కాంత రావు యాదవ్, మన్యాల కృష్ణ, ముచ్చు రామలింగం స్వామి, ప్రసాదుల కనకమాలక్ష్మి , కోడెల ముత్యాల నాయుడు, గదుల సత్యలత పాల్గొన్నారు.

డిసెంబరు 15న శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి జరపాలి

విశాలాంధ్ర - విజయనగరం : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం తన ప్రాణాలను అర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని డిసెంబరు 15వ తేదీన రాష్ట్ర వేడుకగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బందితో ఆరోజు శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో 15న ఉదయం 9.30 గంటలకు నిర్వహించే పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో కలెక్టరేట్ లోని కార్యాలయాల విభాగాధిపతులు, వారి కార్యాలయ సిబ్బందితో కలసి పాల్గొనాలని పేర్కొన్నారు.

ఎంపీడీఓ అధ్యక్షతన గ్రామ కార్యదర్శుల సమావేశం

విశాలాంధ్ర - తెర్లాం : మంగళవారం మండల కేంద్రంలో ఎండీఓ అధ్యక్షతన గ్రామ కార్యదర్శులతో గ్రామాల్లో విధులు ఎలా నిర్వహించాలో అనే విషయం పై అవగాహణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షులు నర్సుపల్లి ఉమాలక్ష్మి హజరు అయ్యారు.అనంతరం ఎండిఓ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ మీరు గ్రామాల్లో విధులు నిర్వహించేటప్పుడు పలురకాల ప్రజా సమస్యల పై వినతులు వచ్చేటప్పుడు,వాటీ పై సంతకాలు పెట్టేటప్పుడు మన విధులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధుల కోసం సిసి కాలువాలు కాని, రోడ్డులు కానీ, గ్రామ అభివృద్ధి భవనాలు కాని ఎప్రువల్ చేసేటప్పుడు మన పై అధికారులకు కానీ , మనకి కానీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. అలా చూసుకోకుండా మనం గుడ్డిగా ఎక్కడ పడితే అక్కడ పేపర్లు పై సంతకాలు పెడితే మనం కోర్టులు చుట్టూ తిరగవలసి ఉంటుంది అని ఈ అవగాహణ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శులకు దిశనిర్దేశం చేసిన ఎండిఓ ఎస్.రామకృష్ణ. ఈ సమావేశం లో 33 పంచాయితీ గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట శాఖా గ్రంధాలయానికి పుస్తకాలు, డిజిటల్ క్లాక్ వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఏపీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గణేష్ నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, డిజిటల్ వాల్ క్లాక్ వితరణగా లైబ్రేరియన్ దామోదర శ్రీధర్, విద్యార్థులకు మంగళవారం అందించారు. డైరెక్టర్ గణేష్ కి గ్రంథాలయ పాఠకులు, లైబ్రేరియన్ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

వంటావార్పు నిరశన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఈనెల 14వ తేదీ న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ తలపెట్టిన వంటా వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ కోరారు. ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు శివాని ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ వర్కర్లతో కలసి మెడికల్ ఆఫీసర్ విద్యా మోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కి కనీస వేతనాలు చెల్లించాలని, పని భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని, ఆశా నియామకాల్లో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ ఎం.గౌరీ, టి.పద్మావతి, పి.కొండ, జి. భాగ్యలక్ష్మి, ఏ.అరుణ, గంగా భాగ్యవతి, ఆర్.దేవి, వై.దమ యంతి, ఎం.పద్మ, వీ.కే.హేమలత, కే.జ్యోతి, లీలాశ్రీ, ఎస్.శాంతి,టి.కృష్ణవేణి, ఏ.శారద, వి.మాలతి, ఎం.గౌరీ,ఎం. సాయివల్లి పాల్గొన్నారు.

అట్టాడ మాజీ సర్పంచ్ సత్యారావు మృతి

విశాలాంధ్ర - జామి : మండలంలోని అట్టాడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ వైసీపీ నాయకుడు రెడ్డిపల్లి సత్యారావు(80) మంగళవారం మధ్యాహ్నం మరణించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు కుటుంబ సభ్యులు చికిత్స అందిస్తున్నారు. సీనియర్ వైసీపీ నాయకుడిగా, అట్టాడ గ్రామానికి పెద్దగా ఆయన ప్రజలకు ఎంతో సేవలు అందించారు. గతంలో ఆయన 1995 నుంచి 2000 వరకు కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గాను, 2001 నుంచి 2006 వరకు అట్టాడ గ్రామ ఉపసర్పంచ్ గాను, 2006 నుంచి 2011 వరకు సర్పంచ్ గాను పనిచేశారు. సత్యారావు మృతి విషయం తెలిసిన వెంటనే మండల వైసీపీ నాయకులు పొంద్రంకి సంజీవి, గొర్లె రవికుమార్ ,జడ్పిటిసి గొర్లె నరయు, అట్టాడ గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్నదొరతో పాటు కుమరాం, మోకాస కొత్తవలస సర్పంచ్ లు పిన్నింటి రవికుమార్, సంతోష్ కుమరాం ఎంపీటీసీ కంది నర్సింగరావు, భీమ సింగి జెసిఎస్ చైర్మన్ మజ్జి హరికృష్ణ తదితరులు వచ్చి అక్కడ వచ్చి సత్యారావు మృతదేహానికి నివాళులర్పించారు. పార్టీకి ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించాలి

విశాలాంధ్ర - గంట్యాడ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ అందించాలని ముఖ్యంగా విద్యార్థులు దీనికి కృషి చేయాలని పిఐబి అడిషనల్ డైరెక్టర్ ధీరజ్ కాకాడియా కోరారు 20047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చేదిద్ద డమే ప్రధానమంత్రి మోదీ యొక్క లక్ష్యం అన్నారు. గంట్యాడ మండలం తాటిపూడిలో జరిగిన భారత్ వికషత్ సంకల్ప యాత్ర లో మంగళవారము ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధీరజ్ కక్కాడియా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించి వాటిని అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా వికసత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు పథకాలపై ప్రత్యేక క్యాలెండర్లు రూపొందించడం జరిగిందని తెలిపారు. 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దరంలో మనమంతా కలిసి మనమంతా కలిసి కృషిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు జిల్లా పరిషత్ సీఈవో కే రాజకుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపటను విక్షిత్ భారత్ సంకల్పయాత్ర ప్రగతి లక్ష్యాలను వివరించారు. దేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో ప్రదర్శించారు వివిధ కేంద్రప్రభుత్వ పథకాల గురించి ఆయా శాఖల ప్రతినిధులు అధికారులు వివరించారు, ఈ సందర్భంగా ముద్ర రుణాలు గురించి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నగేష్ టీబి వ్యాధి నియంత్రణపై టీబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ రాణి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గురించి హౌసింగ్ డిఇ రంగారావు ప్రకృతి వ్యవసాయం గురించి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ఆనందరావు వివరించారు. నాటుకోడి గ్రామంలోని 180 మంది మహిళలకు 82,73 లక్షల విలువైన మెగా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకల్ప యాత్ర రాష్ట్ర నోడల్ అధికారి బి తారక ప్రసాద్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు పి జైహింద్ కుమార్ సర్వే శాఖ ఏడి త్రివిక్రమ రావు సి బి సి ఏ డి షఫీ మహమ్మద్ సర్పంచ్ సూర్యనారాయణ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి దుర్గా ప్రసాదరావు పిల్లా నవీన్ తదితర నాయకులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పునరుద్ఘాటించారు. మంగళవారం నగరంలోని 4,5,6,7 డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంజూరు చేశారు. జమ్ము ప్రాంతంలో సి ఆర్ నగర్ సమీపంలో పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారు. 4 డివిజన్లకు సంబంధించిన 1,082 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. 4వ డివిజన్ సంబంధించి 115 మంది, 5వ డివిజన్ 316, 6వ డివిజన్ 239 మంది,7వ డివిజన్ 412 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ కుల మత వర్గ రాజకీయాల కతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి పారదర్శకంగా అవినీతి రహితంగా పథకాలను అందించడం వల్లనే నేరుగా ప్రజలకు ప్రతి పథకం అందుతుందని అన్నారు. సుదీర్ఘ పాదయాత్రలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తానని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసే విధంగా నేటి వరకు రాష్ట్రంలో 33 లక్షల మంది పేదలకు ఇళ్ళ పట్టాలను మంజూరు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదే నని అన్నారు. నగరంలో గుంకలం, సారిక, గాజులరేగ ప్రాంతాలలో 20 వేలకు పైబడి ఇళ్ల పట్టాలను మంజూరు చేసినట్లు చెప్పారు. పట్టాలను మంజూరు చేయడమే కాకుండా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన 1,80,000 సహాయంగా అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అందించిన ఇళ్ల పట్టాల విలువ సుమారు 6 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని అన్నారు. అందుకు తగ్గట్లుగానే అనేక పథకాలను ప్రకటించి అమలు చేస్తున్నారని అన్నారు. గత తెలుగుదేశం హయాంలో ప్రకటనలే తప్పా ఆచరణ సాధ్యం కాలేని అనేక పథకాలను చెప్పి చంద్రబాబు ప్రజలకు మభ్య పెట్టారని అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు తాగునీటి అవసరాలను కూడా కల్పించినట్లు గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రజలకు ధైర్యాన్ని కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలను అందించినట్లు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని బలపరిచి గెలిపించాలని కోరారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి స్వప్నాన్ని సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందనీయులని అన్నారు. శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామి ఎన్నికవ్వడం వల్లనే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఏఎంసీ చైర్మన్ శశి భార్గవి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు,జోనల్ ఇన్చార్జులు బొద్దాన అప్పారావు, బోద సింగి ఈశ్వరరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి అన్నదానానికి వెంకటపద్మ ఫౌండేషన్ విరాళం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ఇలావేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర ముగింపు అనంతరం నిర్వహించే భారీ మహా అన్నదానం కార్యక్రమంకి వెంకట పద్మ ఫౌండేషన్ తరుపున ఆలయానికి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎమ్.వెంకటేశ్వరావు, డాక్టర్ పద్మ కుమారి దంపతులు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు తరపున ఆయన తల్లి ఎం.గోదావరమ్మ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

డయల్ యువర్ డిఎంకు విశేష స్పందన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక డిపో మేనేజర్ ఈకేఎస్ దుర్గ మంగళవారం డయల్ యువర్ డియం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిపో పరిధిలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు వారి వినతులను తెలియజేశారు. ఇందులో మధ్యాహ్నం రెండు గంటలకు పెద్దబుడ్డిడి నైట్/ఔట్, కూనేరు బస్సులు సమయపాలన పాటించేవిధంగా చూడాలని కోరారు.రాత్రి గం.07.30ల నుండి గం.09.30ల మధ్య కాలంలో పార్వతీపురం నుండి కురుపాంకి బస్సు సౌకర్యం కల్పించమని, మక్కువలో బస్సు ఎక్కిన ప్రదేశంలో బస్సు సమయాలు తెలిసే విధంగా టైమింగ్ బోర్డ్ పెట్టమని, తాడికొండకి ఉదయం అదనంగా రెండు ట్రిప్‌లు బస్సు సౌకర్యం కల్పించమని, పార్వతీపురం బస్సు స్టేషన్ ఇన్ గేటు వద్ద ఆటోలు నిలువదల లేకుండా చూడాలని,బస్సు స్టేషన్ లో ముఖ్యంగా లైటింగ్ పాయింట్ వద్ద లైటింగ్ బాగా ఉండేటట్లు షికారుగంజి బడి బస్సుకి విద్యార్థులతో పాటు ప్రయాణీకులు కూడా ఎక్కే విధంగా చర్యలు తీసుకోవాలని,రెల్లివాల్లు బస్సు స్టేషన్ లోకి వచ్చి పండ్లు అమ్మకుండా చూడాలని, రాత్రి గం.08.30ల తరువాత పార్వతీపురం రావడానికి విజయనగరంలో పల్లెవెలుగు బస్సులు ఏర్పాటు చేయాలని,పార్వతీపురం బస్సు స్టేషన్ లో బయట పాకలో ఉన్న పార్సెల్ కౌంటర్ ని ఒక రూమ్ లో ఏర్పాటు చేయాలని, రాత్రి సమయంలో కాకినాడ బస్సు సౌకర్యం కల్పించమని, అంతకు ముందులా వనితా కార్డ్ లు మరల ఇవ్వవలెనని పార్వతీపురం నుండి జి.సివడ, ఉదయపురం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించమని కోరినారు. పైన పేర్కొనిన వారి సూచనలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ దుర్గ హామీ ఇచ్చారు.

జాకేరులో భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక సంబరం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జాకేరు గ్రామంలో హిందూ ధార్మిక సమ్మేళనంలో భాగంగా జరిగిన ఆధ్యాత్మిక సంబరం అంబరాన్ని అంటింది.గ్రామ సర్పంచ్ బుద్దచిన్నమ్మలు, అప్పలనాయుడు దంపతుల సహకారంతో వేలాదిమంది భక్తుల భక్తిశ్రద్దలతో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని జాకేరు, బొద్దాం, నల్లబిల్లి, సోంపురం, కొత్తురు, అరిగిపాలెం తదితర గ్రామాల నుంచి వచ్చిన మహిళా కోలాటాలు, బానాది, జాకేరు, కృష్ణారాయుడుపేట గ్రామాలనుంచి వచ్చిన బయటో భజన బృందాలు ఆలాపించిన భక్తి గీతాలు, కోలాట ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే గ్రామానికి చెందిన తోమడపెద్దు ప్రదర్శనలు, పాటలతో గ్రామంలో ఘనంగా ఊరేగింపు జరిపారు. అలాగే పొందూరు మండలం కృష్ణాపురం గ్రామంలోని ఆనంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామి గ్రామానికి విచ్చేయగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో హిందూ సాంప్రదాయం మేరకు జెండాలు చేతబూని అట్టహాసంగా జరిపారు. ఈ ఊరేంగింపులో వేలాదిమంది భక్తులుజై శ్రీరామ్ అంటూ స్మరిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అరిగిపాలెం ఎంపీటీసీ సభ్యులు, బుద్ధ కృష్ణ, కలవలపల్లి సూరిబాబు తదితరులు కార్యక్రమం అంతటా తామై వ్యవహరించి ఏర్పాట్లు అద్వితీయంగా చేసారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, ముక్కా రామకృష్ణ, బుద్ధ బాలరాజు, టీవీ రమణ గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరాటే పోటీలలో విజయనగరం క్రీడాకారులకు పతకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విశాఖలో జరిగిన కరాటే పోటీలలో విజయనగరం క్రీడాకారులకు పలు పతకాలు లభించినట్లుకరాటే కోచ్ కానూరు సంతోష్ తెలిపారు. ఈనెల 10 మరియు 11వ తేదీలలో ఆది, సోమవారాలు విశాఖ స్వర్ణ భారతి స్టేడియంలో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ మేయర్ కప్-2023 లో కరాటే కుమిటి విభాగాలలో బంగారు, వెండి పథకాలు లభించాయని పేర్కొన్నారు. పట్నంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఈ టోర్నమెంట్లో పాల్గొనగా ఏడుగురికి కూడా పతకాలు లభించాయన్నారు. ఎస్.శ్రీకాంత్, పి హేమంత్ లు కరాటే మరియు కుమిటీలో బంగారు పతకాలు సాధించగా యోచనకు కరాటేలో బంగారు, కుమిటీలో వెండి పతకం లభించిందన్నారు. ఎం.హర్షవర్ధన్, కె.శివ గణేష్‌లు కరాటేలో బంగారు, కుమిటీలో కాంశ్య పతకాలు సాధించారని తెలిపారు. బి.యశ్వంత్, జి.తిరుమల కరాటే, కుమిటీ రెండింటిలో వెండి పతకాలు గెలుచుకోగా ఆంధ్రప్రదేశ్ కెన్యూర్యూ అధ్యక్షులు కే.సుమన్ చేతుల మీదుగా వీరందరికీ పతకాలు అందజేశారని తెలిపారు. పట్టణానికి చెందిన విద్యార్థులు తమ కళాశాల క్రీడా ప్రాంగణంలో శిక్షణ పొంది ఈ పతకాలు లభించడం పట్ల సత్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె. శశిభూషణరావు, ప్రిన్సిపాల్ సాయిదేవమణి అభినందనలు తెలిపారు.

ధాన్యం కొనుగోలుపై మిల్లర్లతో సమావేశం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మిల్లర్లు, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, వ్యవసాయ అధికారి, సిఎస్‌టిటి మరియు ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండలంలో ఉన్న మిల్లర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు చేయాలని, దానికి రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది పూర్తిగా రైతులకు సహకరించాలని ఆయన తెలిపారు. ఎంపీపీ ప్రతినిధి నర్సిపల్లి బాబ్జి రావు మాట్లా దుతూ రైతులకు మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చూడాలని, పర్యవేక్షణ అధికారులపై ఉందని ఆయన తెలిపారు. జడ్పిటిసి ప్రతినిధి జి.రామారావు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెడ్డ పేరు లేకుండా చూడాలని ఆయన కోరారు. సిఎస్‌డి టి.స్వర్ణలత మాట్లాడుతూ రైతులు ధాన్యం మిల్లులకు తెచ్చినప్పుడు వారికి ఇబ్బంది పెట్టకుండా చూడాలని, అలాగే రాత్రి రైతులు ఓ మిల్లు యజమాని 7 కేజీలు చొప్పున తరుగు తీసుకున్నారని నాకు ఫోన్లో రైతులు ఫిర్యాదు చేశారని ఆమె తెలిపారు. అలా రైతులు ఫిర్యాదు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మిల్లర్లు దేనిని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిటి జీవి.భాస్కరరావు, మిల్లు యజమానులు, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు వ్యవసాయ అధికారి జి సునీల్ కుమార్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : జనసేన నేత గురాన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తుఫాన్ వల్ల పంటలను నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం వారిని ఆదుకోవాలని జనసేన నేత గురాన అయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయి రైతులు ఆపదలో ఉంటే ప్రభుత్వం ఆదుకుందాం రా.. అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారంతో పాటు సబ్సిడీపై విత్తనాలు, పురుగు మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పంట పొలాల్లో నీరు, రైతుల కంట కన్నీళ్లు ఉంటే కనీసం ఈ ప్రభుత్వం భరోసా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మూడు వారాలుగా హెచ్చరిస్తున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు పంటనష్ట పరిహార అంచనాలు వేయక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పంటనష్ట అంచనాలు వేయాలన్నారు. తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, మద్దతు ధరకు అదనంగా రూ.500 రాయితీ ఇవ్వాలని, వరి రైతులకు ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ. 50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీతం ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీ రింగ్ కళాశాల ఆధ్వర్యంలో గాజులరేగలో అంతర్జాతీయ చిరుధాన్యాల ర్యాలీ నిర్వ హించారు. సత్య విద్యాసంస్థల ఎన్.సి.సి క్యాడెట్‌లు, గాజులరేగ గ్రామ ప్రజలకు చిరుధాన్యాల లడ్డు, రొట్టెలను,పండ్లను పంపిణీ చేశారు. ఐక్యరాజ్యసమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ 2023 వ సంవత్సరంను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించింది.అలాగే భారత ప్రభుత్వం 2023 వ సంవత్సరంను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. ఈ సందర్భంగా సత్య విద్యాసంస్థల ఎన్.సి.సి క్యాడెట్‌లు గాజులరేగ గ్రామ ప్రజలకు చిరుధాన్యాల పోషక ప్రయోజనాలను గూర్చి వివరించారు. ఎన్.సి.సి క్యాడెట్లందరూ ఫ్లకార్డులతో ర్యాలీలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి,వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటలక్ష్మి, క్యాప్.ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్.మజ్జి.వరలక్ష్మి, లెఫ్టినెంట్.ఎస్.ప్రశాంత్, సి.ఎస్.ఓ కె.సత్యనారాయణ, 2(ఎ) గర్ల్స్ బెటాలియన్ పి.ఐ.స్టాఫ్ సుబేదార్ మేజర్ బి.ఎస్.బోడెలే, ఎన్.సి.సి క్యాడెట్లు అందరూ పాల్గొన్నారు.

లోకేష్ యువగళం ముగింపు సభకు 5 లక్షల మందితో జనసమీకరణ

- బహిరంగ సభ ప్రాంగణం భోగాపురం మండలం, పోలిపల్లి వద్ద భూమాతా లేఔట్

- విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ వెల్లడి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఈ నెల 20వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం ముగింపు సందర్భంగా భోగాపురం మండలం, పోలిపల్లి వద్ద గల భూమాతా లేఔట్లో బహిరంగ సభ నిర్వహించనున్నారని, ఈ బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మంది అభిమానులతో జన సమీకరణ చేస్తున్నారని, ఇందులోభాగంగా ఎస్.కోట నియోజకవర్గం నుండి 20వేల మంది తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ప్రకటించారు. ఎస్.కోటలోని గొంప స్వగృహంలో టీడీపీ ఐదు మండలాల నాయకులతో కలిసి గొంప క్రిష్ణ మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, బాలక్రిష్ణ, నారా లోకేష్, జనసేన నుండి పవన్ కల్యాణ్ వంటి నేతలు ఈ బహిరంగ సభకు హాజరు కానున్నారని చెప్పారు. టీడీపీ, జనసేన పార్టీలు ఈ బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని, రానున్న ఎన్నికలకు నాంది పలుకుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 ట్రైన్లు బుక్ చేస్తున్నామని, జాతీయ మీడియా కూడా ఈ బహిరంగ సభ కవరేజ్ కు హాజరు కానున్నారని గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. ఇక టీడీపీ ఎస్.కోట నియోజకవర్గ నాయకులు ఒక సవాలుగా తీసుకుని బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులను తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ఇందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేస్తామని టీడీపీ నాయకులకు రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లగుడు రవికుమార్, గొరపల్లి రాము, గుమ్మడి భారతి, ఇప్పాక త్రివేణి, బండారు పైడిబాబు, జుత్తాడ రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

సినీ ఫక్కీలో చోరీ

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా కేంద్రంలోని వైకెఎం కాలనీలోని ఒక ఇంటిలో బంగారంతో పాటు డబ్బును దొంగలు సినీ పక్కీలో దోచుకెళ్లారు. పార్వతీపురం డిఎస్పీ మురళీధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రం శివారులో ఎస్పీ కార్యాలయానికి కూతవేటు దూరంలో వైకెఎం కాలనీలో శంబాన ప్రసాద్, రాణిల ఇంటిలో సోమవారం రాత్రి సుమారు ఒంటి గంట రెండు గంటల మధ్యలో ఇద్దరు వ్యక్తులు ముసుగులు వేసుకొని ఇంటిలోకి ప్రవేశించారు. బెడ్ రూంలోకి ప్రవేశించిన దొంగలు నిద్రలో ఉన్న ఇంటి యజమానురాలు శంబాన రాణిని లేపి కత్తితో బెదిరించి బీరులో ఉన్న 10 తులాల బంగారం, రూ.65 వేలు నగదుతో పాటు మూడుతులాల పట్టీలను దోచుకు వెళ్లారని, దొంగలు ఇంటి నుంచి బయటకు వెళ్తున్న సమయంలో రాణి కేకలు పెట్టడంతో చుట్టు పక్కల వారు ఏమయ్యిందని వచ్చారని వెంటనే చుట్టు పక్కల నివాసితులు గస్తీ తిరుగుతున్న పోలీసులకు సమాచారం అందించారన్నారు. డిఎస్పీ మురళీధర్ తో పాటు పట్టణ ఎస్ఐ సంతోషికుమారీలు, క్రైమ్ పరిశోధన పోలీసు కానిస్టేబుల్ ఉదయ్, రాజశేఖర్ లు సంఘటనా స్థలానికి వచ్చి బాధితుల వద్ద నుంచి వివరాలు స్వీకరించారు. చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ క్షుణంగా పరిశీలించడం అనంతరం పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభిస్తామని డిఎస్పీ మురళీధర్ తెలిపారు.

వెంకటపురంలో 'ఏపీకి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి'

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని వెంకటపురం గ్రామ సచివాలయంలో మంగళవారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే న్ని నిర్వహించారు. సచివాలయం ఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ షైన్ బోర్డును ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్,ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు, సెక్రెటరీ వెంకట లక్ష్మి,సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రారంభంచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అక్కడ నుండి వీదులలో నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డుకు చేరుకున్నారు. ప్రధాన రోడ్డుపై ఏర్పాటుచేసిన వైఎస్సార్సీపీ జెండాను నాయకులు ఎగురవేసారు. ఇంటింటికీ వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు. వివిధ పథకాల ద్వారా గత నాలుగున్నర ఏళ్లలో డిబిటి, నాన్ డిబిటి ద్వారాకోట్లరూపాయల పథకాలను లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేశారు. సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోల ఈశ్వర నారాయణ, కొట్నాన రత్నాకర్, ఆర్వీ పార్థసారథి, బుడితి గౌరు నాయుడు, బుడితి ముకుంద, కురమాన శ్రీనివాసరావు, ఎస్.కిరణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సిపురం గ్రామంలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో గల నర్సిపురం గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది పెద్దవీధి మాచర్ల గృహంలో షార్ట్ సర్క్యూట్ చెలరేగినమంటలు ఇంటి నుంచి భారీ మంటలు రావడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించిన గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు ఇల్లు ఇంట్లోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.

తప్పులు తడకలుగా భూ సర్వే.....

1బి రాక రైతుల ఇబ్బందులు

విశాలాంధ్ర - తెర్లాం : బాడంగి మండలంలో జరిగిన రెవెన్యూ భూ సర్వే తప్పులు తడకలుగా జరగడంతో రైతులకు వన్ బిరాక ఇబ్బందులు పడుతున్నామని బాడంగి గ్రామానికి చెందిన చల్ల కృష్ణ ఆంధ్రప్రభ ముందు వాపోయారు. అయితే ఇద్దరం అన్నదమ్ములమని భూములు వేరువేరుగా రాకపోవడం ఇబ్బందులు పడుతున్నామని దానికి కారణం సంబంధిత రెవెన్యూ అధికారులను అడుగగా పిట్టింగుకు పెట్టుకోవాలని అలా చేస్తే వన్ బి వస్తుందని చెప్పడంతో ఫిట్టింగుకు పెట్టి నెలలు గడుస్తున్నా వన్ బి రాలేదని దాని వలన భూమిపై బ్యాంకులో రుణం వాడినందున రెన్యువల్ కు ఇబ్బంది పడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ వివరణ:- పిట్టింగుకు పెడితే వన్ బి వస్తుందని ఆయన వివరణ ఇచ్చారు.

లింగ వివక్షసమస్యపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలం తాటిపూడి గ్రామంలోవైఎస్ఆర్ క్రాంతి పదం ఆధ్వర్యంలో లింగ వివక్ష సమస్యపై వెలుగు ఏపిఎం వి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. లింగ ఆధారిత హింస నిర్వచనం హింస రూపాలు అందుబాటులో ఉన్న చట్టాలు చట్టాలపై అవగాహన ప్రభుత్వ పథకాలు మానవ అక్రమ రవాణా ద్వారా ప్రభావితమైన మహిళలు హింసను ఎదుర్కోవడానికి స్వయం సహాయక బృందాలు గ్రామ సంఘాల పాత్ర మరియు బాధ్యతలు లింగ వ్యవస్థ సమస్యలపై మండల స్థాయిలో వివిధ శాఖల సమ న్వయంతో మండలంలోని వివిధ గ్రామాల స్వయం సహాయక సంఘ సభ్యులకు లింగ వనరుల కేంద్రాలను ం చేయడం మహిళలు రక్తహీనత సమస్యపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళలు మరియు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంతి పదం వెలుగు ఏపిఎం వి.శ్రీనివాస్ ఎఫ్‌పివో ఏపిఎంశైలేష్ సీసీలు చినబాబు ముత్యాల నాయుడు గౌరీ వివోఏలు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - కురుపాం : ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించే బాధ్యత సచివాలయ సిబ్బంది దేనని ఏపీ ఎస్ఐ ఆర్‌డిపి ఆర్ డైరెక్టర్ జె. మురళి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో జి. రమేష్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న సచివాలయ సిబ్బంది వాలంటీర్ల శిక్షణా కార్యక్రమానికి అకస్మకంగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గిరిజన గ్రామాల్లో సచివాలయ పరిధిలోగల ప్రజలకు సచివాలయ విధివిధానాలపైఅవగాహన కల్పిస్తు పథకాలు అందేలా చూసే బాధ్యత సిబ్బంది అన్నారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 43 గిరిజన మండలాల్లో సుమారు 20వేల మంది సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు అందరికీ 11 తేదీ నుంచి 16వ తేదీ వరకు శిక్షణ జరుగుతుందని వారు రెగ్యులర్ అయిన సందర్భంగా టీం వర్క్ ఎలా చేయాలి వారి యొక్క విధి విధానాలు పై మరియు మానసిక ఆరోగ్య ప్రశాంతత గూర్చి ఈ శిక్షణలో వివరిస్తామన్నారు.

సచివాలయాల ద్వారా స్నేహపూర్వకంగా సేవలందించాలి

విశాలాంధ్ర - కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సచివాలయాల ద్వారా ప్రతీఒక్కరకీ స్నేహపూర్వకంగా అవసరమైన సేవలు అందించాలని ఎంపీడీవో జి.రమేష్ బాబు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం కార్యదర్శి లు ,గ్రామ వాలంటీర్లకు సిసిఎల్ విధానాలు పై శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయంలో సమస్యలు పై వచ్చే ప్రజలను సాదరంగా ఆహ్వానించీ సమస్యలు తెలుసుకునీ వారి సమస్యలు స్నేహ పూర్వకంగా పరిష్కారం చేయాలని అన్నారు. అలాగే సత్ప్రవర్తనతో సహచర సిబ్బంది ,ఉన్నతాధికారులుతో మెలగాలన్నారు. టీం వర్క్ చేయడం ద్వారా సర్వేలు, ఇతర సమాచారం సేకరణ, సకాలంలో నివేదిక లను అందజేయడం పై అవగాహన కల్పించారు.

శ్రీరామ చంద్ర హార్ట్ ఫుల్నెస్ సంస్థ ద్వారా యోగ శిక్షణ

పనివత్తిడి కారణంగా సచివాలయంలో సిబ్బంది ఏకాగ్రత కోల్పోకుండా మానసిక వత్తిడి నివారణకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని యోగా శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా యోగ శిక్షకులు ఈ.వెంకట ప్రసాద్, వై.గౌరునాయుడులు ధ్యానం ప్రయోజనం, యోగా ద్వారా ప్రజా సత్సంబంధాలు మరింత మెరుగు పడేందుకు సూచనలు చేశారు. వివిధ పంచాయతీల కార్యదర్శిలువాలంటీర్లు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఆషాడే సందర్భంగా వైద్యాధికారి జె.హారికకి సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో 36 గంటల ధర్నాకు సంబంధించిన సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మంగళవారం వెల్లడించారు. రమణ మాట్లాడుతూ ఆశ వర్కర్ల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా డిసెంబర్ 14 ఉదయం 10 గంటలనుండి 15 తేదీ మధ్యాహ్నం నాలుగు గంటల వరకు విజయనగరం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద 36 గంటల ధర్నాలో భాగంగా వంటావార్పు కార్యక్రమం తలపెట్టామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పీహెచ్సీల నుంచి ఆశా వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వ సెలవులతో పాటు మెడికల్ లీవ్స్ వేతనంతో కూడిన మెటర్నటీ లేవు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం విధి నిర్వహణలో దాంతరంగా ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఏ కారణంతో నైనా ఆశా వర్కర్స్ మరణిస్తే 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించిన వారిలో ఆశా నేతలు బి విమల, డి సామమ్మ, ఆర్. రవణమ్మ, టి విజయ, ఆర్ శ్రావణి, ఆర్ వి రమణమ్మ, ఎం గౌరీశ్వరి, సిహెచ్ రవణమ్మ జి గురమ్మ పాల్గొన్నారు.

సీతంలో ముగిసిన బూట్ క్యాంపు మరియు హ్యాకథాన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గలసీతం ఇంజనీరింగ్ కళాశాల లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సి లాంగ్వేజ్ మీద ఈనెల 4 వ తేది నుంచి 11 తేది వరకు బూట్ క్యాంపు మరియు హ్యాకథాన్ నిర్వహించారు. ఇందులో అన్ని విభాగాల విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరచారు. కాయిన్ సంస్థకు చెందిన ట్రైనర్స్ విద్యార్థులు అందరికి "సి" లాంగ్వేజ్ మీద బూట్ క్యాంపు లో చక్కగా తీర్చిదిద్ది కోడింగ్ కాంపిటీషన్ లో పాల్గొనేవిధంగా చేసి వారిలో ఆసక్తి పెంపొందించారు.ప్రతిభ కనపరిచిన వారిలో మొదట స్థానంలో నిలిచిన విద్యార్థికి 5000/- రూపాయిలు, రెండో స్థానం లో నిలిచిన విద్యార్థికి 3000/- రూపాయిలు, మూడో స్థానం పొందిన విద్యార్థికి 2000/- చెప్పున నగదు బహుమతిని,హ్యాకేథాన్ లో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ సీతం కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగాకాయిన్ సంస్థకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కోడింగ్ అన్ని బ్రాంచ్ ల విద్యార్థులకు ఎంతో అవసరం అని, కాబట్టి విద్యార్థులు అందరూ కోడింగ్ మీద పట్టు సాధించాలని కోరారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని విద్యార్థులు ఆసక్తి గా పాల్గొనాలని కోరారు. కాయిన్ సంస్థకు చెందిన ట్రైనర్స్ శ్రీ కృష్ణ చైతన్య, రవిచంద్ర, వనజ మరియు నవీన్ విద్యార్థులు లకు ఎన్నో విషయాలు తెలియజేసారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ బూట్ క్యాంపు మరియు హ్యాకథాన్ వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయి అని కోడింగ్ లో ప్రవీణ్యత సాధిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ వెంకట లక్ష్మి , ప్లేసెమెంట్ ఆఫీసర్స్, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

విశాలాంధ్ర - మెరకముడిదాం : సుప్రీం కోర్టు అంగన్వాడీ వర్కర్స్ కు, హెల్పర్లు కు గ్రాడ్యూట్ ప్రభుత్వం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్లు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మండల కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు మండల అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమ్మె నిర్వహించారు. ఈ సమ్మె కార్యక్రమం చీపురుపల్లి సెక్టార్ కార్యదర్శి టి మాలతి ఆధ్వర్యంలో జరిగింది. సుప్రీం కోర్టు గ్రాడ్యూట్ ఇవ్వాలన్న తీర్పును ప్రభుత్వం అమలుచేయాలని, మూడు యాప్ లును రద్దు చేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్లు కు, హెల్పర్స్ కు ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయిలు అదనంగా చెల్లిస్తామని, ఎన్నికలు ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నెరవేర్చాలని, వెయ్యి రూపాయిలు జీతం పెంచినందుకు గాను సంక్షేమ పథకాలు తొలగించారని, తొలగించిన సంక్షేమ పథకాలు తిరిగి అమలు చేయాలని, అంగన్వాడీ హెల్పర్స్, వర్కర్స్ సర్వీస్ 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాలుకు పెంచాలని మొదలుగు నినాదాలు చేస్తూ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం : లబ్ధిదారులు, అంగన్వాడీ ల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి బలోపేతం చేయాలి అని అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్స్ యూనియన్ పార్వతిపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం వద్ద నిరాహార దీక్ష చేశారు. పిల్లలకు పౌష్టికాహారం, ఫ్రీ స్కూల్ విద్య, గర్భిణీ స్త్రీల రక్తహీనత, బాలింతల ఆరోగ్యానికి పథకం అద్భుతమైన మేలు చేస్తుంది. ఏర్పడిన తర్వాత మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడంలో విశేష కృషి జరిగింది. వెనుకబడిన ప్రాంతాల్లో పిల్లల విద్యలో ఎంతో మార్పు వచ్చింది. ప్రైవేట్ కు, స్వచ్ఛంద సంస్థలకు పథకాలను అప్పగించే వినాశకర విధానాలను ఆపాలి. గర్భిణీలు, బాలింతలకు అవసరమైన క్యాలరీల ఆహారం ఉండాలి. కానీ ప్రభుత్వం తప్పుడు విధానాలు వలన కష్టపడే వారికి జీతాలు పెంచడం లేదు. ముక్కుపచ్చలారని పసిబిడ్డలు, బాలింతలు, గర్భిణీ స్త్రీల కోసం సేవలందిస్తున్న అంగన్వాడీల కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ కోసం మా కుటుంబాలు త్యాగం చేసి పెట్టుబడులు పెట్టి నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మండంగి రమణ, అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : రాష్ట్రంలో అంగన్వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికై డిసెంబర్ 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను మూసివేసి నిరవధిక సమ్మె చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళ వారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఎస్.కోట ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్లు పాల్గొని సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేదరికం, పోషకాహార లోపం, ఆకలి సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఐసిడిఎస్ కు నామమాత్రంగా బడ్జెట్లో నిధులు కేటాయిస్తోందని, ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా అంగన్వాడి సెంటర్లు కుదించడానికి నూతన విద్య విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, ప్రాజెక్ట్ లీడర్స్ డి.శ్యామల, కె.వెంకటలక్ష్మి ఏఐటియుసి నాయకులు వి.మాణిక్యం, బి.సుశీల, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొన్నారు.

గజపతినగరం : సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి హెచ్చరించారు మంగళవారం గజపతినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రాజెక్టు పరిధిలోని

అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు ఆందోళన చేపట్టారు ఈరోజు నుంచి అంగన్వాడీలు సమ్మెలో పాల్గొంటారని తెలిపారు అనంతరం ఐసిడిఎస్ ఆఫీసు నుండి బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ప్రధానంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని పెన్షన్తో కూడిన బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మె జరిపారు అలాగే మధ్యాహ్నం గంట వద్ద ఎవరు భోజనం వారు తెచ్చుకొని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి గౌరవ అధ్యక్షులు లక్ష్మి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎం సుభాషిని పి జ్యోతి సెక్టార్ లీడర్లు నాగమణి సన్యాసమ్మ రమణమ్మ నారాయణమ్మ వాణి రాములమ్మ పద్మ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు టౌన్ : ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అదనగా ఒత్తిడిని తీసుకొచ్చి మోసం చేస్తున్నారని సిఐటియు జిల్లా నాయకులు ఎన్ వై నాయుడు విమర్శించారు. మంగళవారం సాలూరు పట్టణం మున్సిపల్ కార్యాలయంలో అంగన్వాడి జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ అధ్యక్షాన అంగన్వాడీలతో దీక్షను చేపట్టారు. సమ్మెను ఉద్దేశించి నాయుడు,రాధా మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలకు వైయస్ జగన్ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా అదనంగా అంగన్వాడీలపై ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. మూలంగానే నేడు సమ్మె చేపడుతున్నామని ఏపీ అంగన్వాడి యూనియన్ వెల్లడించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి లీడర్స్ నారాయణమ్మ,వరలక్ష్మి,శశికళ శ్యామల, పార్వతి,గౌరీ, విజయ,తిరుపతమ్మ, గిరిజన సంఘ నాయకులు శ్రీనివాస్,జానకిరామ్ పాల్గొన్నారు.

గరివిడి : స్థానిక ఎంఆర్ఓ ఆఫీస్

ఎదుట నాలుగు మండలాల అంగన్వాడీ కార్యకర్తల శాంతి యుత ధర్నా ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ధర్నా లో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచుతుంది అని చెప్పి ఇంతకాలమైన పెంచలేదు మరియు కొత్త కొత్త యాప్ లను పెడుతుంది అవి సరిగ్గా సిగ్నల్స్ లేక పనిచేయుట లేదు., దాని యొక్క రిపోర్ట్ లు కావాలంటే సకాలంలో మేము ఎలా ఇవ్వగలము మరియు సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం పిఎఫ్., ఇఎస్ఐ మాకు కోత ఇంకా కల్పించలేదని.., అంగన్వాడీ సెంటర్ అద్దె., జీతాలు., బిల్లులు సరైన సమయానికి ఇవ్వడం లేదని., వీటిపై వినతి పత్రం చాలా సార్లు ఇచ్చామని., దానిపై ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు.

రామభద్రపురం : అంగన్వాడీలకు పాదయాత్రలు ఇచ్చినామీలో భాగంగా తక్షణమే జీతాలు పెంచాలని సిపిఎం నాయకులు బలస శ్రీను అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కన్నా ఆంధ్రలో ఎక్కువ జీతాలు అంగన్వాడీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతాలు పెంచుతామని చెప్పి ముఖ్యమంత్రి ఇంతవరకు పెంచకపోవడం దారుణం అన్నారు. వారికి రావలసిన బకాయిలన్నీ తక్షణమే ఇవ్వాలని కోరారు. ఫేషియల్ యాప్ తొలగించాలని అన్నారు. గర్భిణీలకు బాలింతలకు మంచి పౌష్టికాహారం సరఫరా చేయాలని అన్నారు. ఏజెన్సీలు ద్వారా నాశరకం పౌష్టికాహారం సరఫరా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు సత్యవతి, రాధా, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : ఐటిడిఎ వద్ద అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ ల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించగా టిడిపి సీనియర్ నాయకురాలు పడాల భూదేవి ధర్నా లో వారితో పాటు పాల్గొని అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం

అంగన్వాడీల డిమాండ్‌లు పరిష్కరించక పోవడం వలనే రోడ్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు అంగన్వాడీలకు ప్రభుత్వం చాలీచాలని జీతాలు ఇస్తూ పని భారం పెంచి వారి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకపోవడం వారు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ తరుణంలో హక్కుల కోసం పోరాటం చేయాల్సిందేనని అన్నారు. ధర్నా కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : డ్వాక్రా సంఘాలన్నీ ఏ గ్రేడ్ లో ఉండాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కల్యాణ్ చక్రవర్తి సూచించారు. నెల్లిమర్ల మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నెల్లిమర్ల, గుర్ల మండలాల విఓఏలు, సిబ్బందికి ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు శతశాతం రికవరీలు ఉండాలని చెప్పారు. రుణాలు తీసుకున్న సభ్యులు ఉపాధికోసం వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ సావిత్రి, డిపిఎం ఎల్ హెచ్, ఎం జయశ్రీ, ఫైనాన్స్ సిపిఎం లక్ష్మంనాయుడు, స్త్రీనిధి ఎజిఎం ఉమామహేశ్వరరావు, ఎపిఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని,మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్‌గా మార్చాలని, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేసి, అన్ని యాప్లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి, ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని, నూతన జాతీయ విద్యావిధానం 2020 అమలు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా సౌకర్యము అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలనే తదితర డిమాండ్లతో అంగన్వాడీలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి.వెంకట రమణ, అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు వెన్నెల రామలక్ష్మి, మరడ సత్యవతి తదితరుల పాల్గొన్నారు.

వంగర : తమ సమస్యల పరిష్కారంచేయాల ని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె బాట పట్టడంతో మంగళ వారం నాడు అంగన్వాడీ సెంటర్లు మూతపడ్డాయి. దీంతో సెంటర్లలో పిల్లలు కనిపించటం లేదు. ప్రస్తుతం సమ్మె ప్రాజెక్టు పరిధిలో సమ్మెను అంతటా అంగన్ వాడీకార్యకర్తలు, అయాలు చేపట్టారు. ఈ సమ్మె ఉధృత రూపం దాల్చనుందని కార్యకర్తలు సమాచారం. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఆందోళన బాట పట్టారు.

కురుపాం : అంగనవాడిల యొక్క హక్కులు సాధించే వరకు నిరవధిక సమ్మెను సాగిస్తామని సిఐటియు జిల్లా నాయకులు వి. ఇందిరా అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం పెట్రోల్ బంక్ సమీపంలో కురుపాం, జియ్యమ్మవలస మండలాల అంగన్వాడి వర్కర్లు చేపట్టే నిరవధిక సమ్మె కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగనవాడి లెక్కు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతలుగా మారాయని రాష్ట్రంలో అంగన్వాడీల అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇచ్చి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్ అండ్ మెయిన్ సెంట్రల్‌గా మార్చి వర్కులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, హెల్పర్లకు ప్రమోషన్ వయోపరిత్ 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయే కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి బీమా అందచేయాలని తదితర అంశాలతో సమ్మెకు వెళ్తున్నామని అంగన్వాడీల డిమాండ్లన్నీ ప్రభుత్వం వచ్చి హామీ ఇచ్చేవరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వి. సరళా కుమారి, జిల్లా కార్యదర్శి జె.సరోజ, రెండు మండలాల అంగనవాడిల సెక్టర్ లీడర్లు, అంగనవాడి వర్కర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.